

"వసంతా! వసంతా! త్వరగా రా. కాలేజీకి టైమవుతోంది" అద్దం ముందు నిలబడి తల దువ్వుకుంటూ పిలిచాడు నాగేంద్ర.

"అబ్బ..బ్బ..బ్బ! ఎందుకండీ అలా వస పోసిన పిట్టలా అరుస్తారూ! టిఫిన్ క్యారియర్‌లో అన్నీ సర్దిపెట్టాలా... వద్దా?" అంటూ వంట గదిలో నుంచి లంచ్ క్యారియర్‌ని కొంగుతో తుడుస్తూ వచ్చింది వసంత.

"ఏంటీ.. ఈ రోజు భార్యా మణి గారు చాలా కోపంగా వున్నట్టున్నారు?" వసంత చేతిలోని క్యారియర్‌ని అందుకుంటూ అడిగాడు.

"కోపం కాదండీ! ఇలాగే మరి కొన్నాళ్లు పోతే బ్రహ్మ రాక్షసినై పోతాను కూడా" అంది మరింత చిరాగ్గా.

"అత్త మీద కోపం దుత్త మీద చూపించినట్టూ...ఇంతకీ ఈ కోపం అంతా ఎవరి మీద?" చిరునవ్వుతోటే అడిగాడు నాగేంద్ర.

"ఊ... నా ప్రాణాలు తోడెయ్యడానికి ఇంకా అత్తగారు వేరే కావాలా? ఇంట్లో వున్న పిల్ల పిశాచి చాలదూ"

నాగేంద్ర ఆశ్చర్యపోతూ " పిల్ల పిశాచీ? వసంతా ఇంతకీ ఎవర్ని గురించి నువ్వు చెబుతున్నావ్?" అర్థంగానట్లు అడిగాడు.

"ఏమీ తెలియనట్టు మరీ అమాయకుడిలా నటించకండి. ఇంకెవరు? మీ చిన్నా...రి, చిట్టి! మీ అందా...ల అమ్మడు! మీ వంశాంకురం గురించే నా గోడంతా!"

వసంత తమ కూతురు గురించే మాట్లాడుతుందని అర్థం చేసుకొని గలగలా నవ్వేశాడు.

" మీకు నవ్వులాటగానే వుంటుందండీ! రాను రాను దాని మొండితనం, పెంకితనం మరీ ఎక్కువై పోతోందండీ! ఉదయం లేచి దాన్ని స్కూల్‌కి పంపే లోపల, నా తల ప్రాణం తోకకు వస్తోందంటే నమ్మండి" అంటూ తల పట్టుకుని సోఫాలో కూలబడింది వసంత.

"ఊ... ఇది రోజూ వుండే తంతేగదా! పసి పిల్లలంటే అలాగే వుంటారు మరి. ఆ మాత్రం ఓర్చుకోక పోతే ఎలా వసంతా!"

"ఏం ఓర్చుకోవడమండీ! రోజు రోజుకీ దాని ఆగడాలు మితి మీరుతుంటేనూ. వేడి నీళ్లతో స్నానం చెయ్యమంటే చన్నీళ్లతోటే చేస్తానని మొండికేస్తుంది. ఇడ్లీ తింటానంటే ఇడ్లీ పెట్టాను. పెట్టినాక నాకు ఇడ్లీ వద్దు, పెసరట్టే కావాలని మొండికేస్తుంది! అదీ చేసి పెట్టాను. స్కూల్‌కెళ్లడానికి యూనిఫారం వేసుకోదు. మామూలు బట్టలే వేసుకుపోతానని ఒకటే గొడవ! అరగంట బ్రతిమిలాడితే యూనిఫారం వేసుకుంది. రామ!రామ! దీనితో వేగలేక చస్తున్నానండీ" అంటూ రమ్య చేసే అల్లరిని భర్తతో ఏకరువు పెట్టింది వసంత.

రమ్య ఐదు సంవత్సరాల పాప. నాగేంద్ర,వసంత దంపతులకి ఏకైక సంతానం. నాగేంద్ర ఒక కాలేజీలో తెలుగు లెక్చరర్‌గా పని చేస్తున్నాడు. పెళ్లయిన ఆరు సంవత్సరాలకి ఆలస్యంగా పుట్టింది రమ్య. అందువల్ల వీరు రమ్యని కంటి పాపలా,గారాబంగా పెంచుకోసాగారు. ఎక్కువగా గారాబం చేయడం వల్ల రమ్య మహా మొండి ఘటంలా తయారైంది. తను అడిగింది యివ్వాలి,తను చెప్పింది చెయ్యాలి. లేదంటే ఇల్లు పీకి పందిరేసేస్తుంది.

భార్య చెప్పిందంతా విన్న నాగేంద్ర "సరే. నేను సర్ది చెప్తానుగానీ,రమ్యని పిలువ్. స్కూల్లో డ్రాప్ చేసి నేను కాలేజీకి వెళ్తాను" అన్నాడు.


"అది స్కూలుకి రాదంట! ఏడుస్తూ ఆ డైనింగ్ రూంలో కూర్చొంది" అంది వసంత.

" ఏమిటీ... ఏడుస్తూ కూర్చుందా? ఏం కొట్టావా?"

"దాన్ని కొడితే మీరు నా తాట వలుస్తారని నాకు తెలియదూ..నేనేం కొట్ట లేదు. ఇంత సేపూ

## ప్రముఖ పరిశోధకుడు
## పారిశ్రామిక వేత్త

# వి.ఎం. రావు అస్తమయం



కె.సి.పి. సుగర్ అండ్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ - మానేజింగ్ డైరెక్టర్ శ్రీ వెలగపూడి మారుతీరావు అక్టోబర్ 2వతేదీన చెన్నయ్‌లో మరణించారు. ఈయన వయస్సు 69 సం॥లు. గత కొంతకాలంగా వీరు అస్వస్థులుగా ఉన్నారు. శ్రీ ఎం.వి. రావు కె.సి.పి. సంస్థల వ్యవస్థాపకులైన కీ॥శే॥ వెలగపూడి రామకృష్ణగారి ప్రథమ పుత్రుడు. అడుసుమిల్లి గోపాలకృష్ణయ్యగారి దౌహిత్రుడు. మదరాసులోని గిండీ ఇంజనీరింగ్ కాలేజిలో మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ తీసుకుని అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని మెస్సాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఐ.టి.)లో కెమికల్ ఇంజనీరింగ్‌లో మాస్టర్స్ డిగ్రీ పుచ్చుకున్నారు. వివిధ అంశాలపై పరిశోధనలు చేశారు. చక్కెర పరిశ్రమలో కొత్త సాంకేతిక విధానాలని ప్రవేశపెట్టారు. ఆయన సాధించిన విజయాలని పురస్కరించుకుని యు.బి. రాఘవేంద్రరావు అవార్డుని అందుకున్నారు. పరిశోధనారంగంలో ఆయన విశిష్ట సేవలని గుర్తించి జాతీయ , అంతర్జాతీయ సంస్థలనేకం ఘనంగా ఆయనకి సన్మాన సత్కారాలని అందచేశాయి.

(ఒ.వి.)

టీ.వీలో డిస్కవరీ ఛానెల్ చూస్తూ కూర్చుంది. అందులో ఒక చిలకని చూసిందట. ఇప్పుడలాంటి చిలకనే తెచ్చిస్తేగాని స్కూలుకి కదలనని మొండికేసింది. చిలక కోసం నేనెక్కడికి పోయేది? దాన్ని స్కూల్‌కే తీసుకెళ్తారో,లేక చిలకని పట్టుకోడానికి అడవికే పోతారో. మీ యిష్టం". చెప్పడం ముగించి విసవిసా పక్క గదిలోకి వెళ్లిపోయింది వసంత.

నాగేంద్ర రమ్య గురించి నిజంగానే ఆలోచన్లో పడిపోయాడు. భార్య చెప్పినట్లు రమ్యలో మొండితనం,పెంకితనం ఎక్కువైపోయాయి. ఏ విధంగా పాపకి బుద్ధి చెప్పాలా అనే ఆలోచన ఎక్కువై పోయింది. ఇలాంటి విషయాల్ని మొగ్గలో వుండగానే తుంచి వేయాలని నిర్ణయించుకున్నాడు.

రమ్యని పిలిచి స్కూలుకు బయల్దేరమన్నాడు నాగేంద్ర. చిలకని తెచ్చిస్తేగాని కదలనని మొండికేసింది రమ్య. ఎంతో బుజ్జగించాడు. ఎంతగానో నచ్చజెప్పాడు. అయినా వినలేదు రమ్య. నాగేంద్ర ఒంటరిగానే కాలేజీకి వెళ్లిపోయాడు.

సాయంత్రం యింటికి వస్తూనే చక్కటి చిలకని తీసుకువచ్చాడు. చిలకని చూస్తూనే రమ్య ఆనందంతో పొంగిపోయింది. చిన్న బోనులో వుంచబడ్డ ఆ చిలకతో కబుర్లు చెప్తూ ఆడుకోవడం మొదలుపెట్టింది.

"రమ్యా!" పిలిచాడు నాగేంద్ర. సంతోషంగా తండ్రి దగ్గరకొచ్చింది రమ్య.

"చిలకబాగుందా?"

"చాలా బాగుంది డాడీ! వెరీ బ్యూటిఫుల్" అంది ఆనందంగా.

నాగేంద్ర రమ్యని ఒళ్లో కూర్చొబెట్టుకుని "చూడు బేబీ! ఇలా పక్షుల్ని, వన్య ప్రాణుల్ని పట్టి బంధించడం వల్ల మనకు వినోదంగా వుంటుంది. కానీ, వాటికి స్వేచ్ఛగా వుండదమ్మా" అన్నాడు మెల్లగా. "స్వేచ్ఛగా వుండాలంటే ఏం చెయ్యాలి?" తండ్రి ముఖంలోకి చూస్తూ అడిగింది.

"గాలిలో విడిచి పెట్టాలమ్మా. అప్పుడే అవి స్వతంత్రంగా వుండగలవు" తల నిమురుతూ చెప్పాడు నాగేంద్ర.

"ఊ...! విడిచి పెట్టాలా? అదేం కుదరదు. ఈ చిలక ఇంట్లోనే నా తోటే వుండాలి. నేను విడిచి పెట్టనంటే విడిచి పెట్టను!" అంటూ ఆ చిలక బోన్‌ను ఎత్తుకొని పరుగుదీసింది రమ్య.

" ఊ...హు! ఈ మొండి ఘటం అంత సులభంగా వినే రకం కాదు " అనుకున్నాడు నాగేంద్ర. మరునాడు స్కూల్లో పి.టి. క్లాసుకు ప్లేగ్రౌండ్‌కి వచ్చింది రమ్య. అదే సమయంలో ఇద్దరు గూండాలు రమ్యని బలవంతంగా ఎత్తుకొని వెళ్లిపోయారు. ఒక చీకటి గదిలో పడేసి గదికి తాళం పెట్టేశారు. రమ్య ఎంత అరిచి రభస చేసినా విడిచి పెట్టలేదు. కారణం వాళ్లు కిడ్నాపర్స్ అని తెలుసుకుంది. పది వేల రూపాయలిస్తే, రమ్యని విడిచి పెడతామని నాగేంద్రకి కబురు పంపారు. ఒక రోజైంది, రెండు రోజులైంది. అయినా రమ్య తల్లి దండ్రులు వచ్చి రమ్యని విడిపించుకుని వెళ్లలేదు.

ఆ రెండు రోజుల్లో రమ్య ఒక్కతే ఒంటరిగా ఆ గదిలో గడిపింది. ఆ చిన్న పిల్ల మనసులో ఎన్నో ఆలోచన్లు చెలరేగాయి. తను మామూలుగా ఇంట్లో వున్నప్పుడు ఎంత స్వేచ్ఛగా వుండేది? అమ్మా నాన్నలతో ఎంతో సంతోషంగా గడిపేది. పక్కింటి పీటర్‌తో ఆడుకునేది. టి.వి.లో కార్టూన్ బొమ్మలు చూసేది. స్కూల్లో తోటి పిల్లలతో ఎంతో సరదాగా గడిపేది. అటువంటిది రెండు రోజులుగా చీకటి గదిలో పడి వుండటంలోని నరక యాతనని భరించలేక పోయింది.

అదే క్షణంలో రమ్యకి తన యింట్లో బోన్లో బంధించబడ్డ రామ చిలక గురించి ఆలోచన వచ్చింది. పాపం ఆ చిలక కూడా తనలాగే ఆ బోన్లో ఒంటరిగా ఎంత బాధ పడుతోందో? దానికీ తన అమ్మానాన్నలని చూడాలని వుంటుంది కదా! ఆకాశంలో ఆనందంగా తన తోటి చిలకలతో ఎగరాలని, ఆడుకోవాలని ఆశపడుతుంది కదా? అయ్యయ్యో ఆ చిలక స్వాతంత్ర్యాన్ని అన్యాయంగా నాశనం చేశానే అనుకుని బాధపడింది, ఏడ్చింది.

ఆ రోజు సాయంత్రమే నాగేంద్ర గూండాలకి డబ్బిచ్చి రమ్యని ఇంటికి తీసుకెళ్లాడు. రమ్య యింటికి వెళ్లిన వెంటనే బోన్లో బంధించబడ్డ చిలకని బయటకు తీసు గాలిలో ఎగురవేసింది. చిలక సంతోషంగా,స్వేచ్ఛగా ఎగిరిపోయింది.

రమ్యలో వచ్చిన మార్పుకి నాగేంద్ర,వసంతలు సంతోషించారు. స్వేచ్ఛకు అర్థాన్ని అనుభవ పూర్వకంగా తెలుసుకున్న రమ్య, ఆ రోజు నుంచి తల్లిదండ్రుల మాటని జవదాటకుండా నడుచుకుంటూ..అందరి మధ్య మంచి పిల్లగా పేరు తెచ్చుకుంది. కాబట్టి పిల్లలూ... పెద్దల మాట సద్ది మూటగా భావించి నడుచుకోవాలి సుమా! మొండితనం పనికి రాదు. ఆ... పిల్లలూ! మీకో రహస్యం చెప్పడం మరిచి పోయాను. ఆ రహస్యం ఏమిటో తెలుసా? రమ్యకి జ్ఞానోదయం కావాలని,బుద్ధి రావాలని, రమ్య తండ్రి ఆడిన నాటకమే ఈ గూండాల కిడ్నాపింగ్! ❋